## రైతుల సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్తాం : చిల్లపల్లి



చిల్లపల్లి శ్రీనివాసరావుకి వినతిపత్రం ఇస్తున్న ఈమని రైతులు

**మంగళగిరి రూరల్ , జులై 18 (ఆంధ్రప్రభ) :** మంగళగిరి నియోజకవర్గం, దుగ్గిరాల మండలం, ఈమని గ్రామానికి చెందిన ధాన్యం వ్యాపారి మేడతోటి లక్ష్మణ్ కుమార్ (ఎల్.కె) అదే గ్రామానికి చెందిన కొంతమంది రైతులకు చెందిన మొక్కజొన్న, జొన్న, ధాన్యం కొనుగోలు చేసి, నెలరోజుల్లో డబ్బులు చెల్లిస్తానని చెపి ్ప కనిపించకుండా పోయాడు. ఆరా తీసినప్పటికీ ఫలితం లేకపోవడంతో దుగ్గిరాల పోలీస్టేషన్ లో బాధిత రైతులు ఫిర్యాదు చేశారు. సుమారు రూ.40లక్షల వరకూ ఈమని గ్రామానికి చెందిన రైతులకు చెల్లించాల్సి ఉందని రైతులు తెలిపారు. శుక్రవారం. ఈమని బాధిత రైతులు ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ .ఏపీ ఎంఎస్ ఐడిసి) చైర్మన్ .జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ని మంగళగిరిలోని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి చేయగా, తక్షణమే ఆయన స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులతో వీరికి న్యాయం చేకూరేలా చూడాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో రైతన్నలకు, మంగళగిరి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కరణకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారు పెట్టుక ు న్న నమ్మకాన్ని ఖచ్చితంగా నెరవేరుస్తామని, అలానే ఈ సమస్యను మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి రైతుల సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని చిల్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు.

## ఎస్టీయూ సభ్యత్వ నమోదు ముమ్మరం



అనంతవరప్పాడు జెడ్పీ హైస్కూల్లో సభ్యత్వం తీసుకుంటున్న దృశ్యం

**వట్టిచెరుకూరు, జులై 18 (ఆంధ్రప్రభ) :** మండలంలో రాష్ట్రోపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదును ముమ్మరంగా చేపడుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని అనంతవరప్పాడు జిల్లా ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదును చేపట్టారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కె.సుబ్బారెడ్డి, రాష్ట్ర నాయకులు జె.శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వై. అంకమ్మరావు, సీనియర్ నాయకులు రామకృష్ణ గీతిక ప్రసాద్, జెడ్పీ పాఠశాల హెచ్ఎం మాధవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో కెనడి, గ్రామస్తులు

**పెదనందిపాడు, జులై 18, (ఆంధ్రప్రభ) :** పెదనందిపాడు మండలంలోని వరగాని ఎంపీపీఎస్ ఎస్ డబ్ల్యు పాఠశాలలోని విద్యార్థులకు దాత చెన్నుపాటి శివ నాగేశ్వరరావు సహకారంతో ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి కెఎఫ్ కెనడి హాజరయ్యారు. కెనడి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగి తమ బడి రుణం తీర్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం పాఠశాలలో మంచి నాణ్యమైన భోజనం అందిస్తుందని విద్యార్థులు చక్కగా విని యోగించుకోవాలని కోరారు. దాత చెన్నుపాటి శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ గురువులు, తల్లిదండ్రులు గర్వించేలా ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులని కుటుంబంతో బాటు సమాజానికి ఉపయోగ పడాలని కోరుకున్నారు. గ్రామ పెద్దలు నిమ్మగడ్డ నాగేశ్వరరావు, చెన్నుపాటి సురేంద్ర , బండారు రాంబాబు, అంచా రత్తయ్య, ఏకా సాయిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోవిందు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మోసాన్ని ప్రజలకు వివరించాలి

### సూపర్ సిక్స్ పథకాలు అట్టర్ ఫ్లాప్ : మాజీ ఎమ్మెల్యే నంబూరు





బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, పాల్గొన్న నియోజకవర్గం వైసీపీ కార్యకర్తలు

**అమరావతి, జులై 18 (ఆంధ్రప్రభ) :** వైసిపి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి, ప్రభుత్వం చేసిన మోసాన్ని వివరించాలని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త నంబూరు శంకరరావు పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం ప్రజలకి హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలను ఇప్పించడమే జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అని అన్నారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీఅనేకార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వాన్ని ఒత్తిడి తెస్తే ప్రజలు పథకాలు అందుతాయని, ప్రభుత్వం మొదటిసంవత్సరం పెన్షన్ పథకం తప ్ప ఇచ్చిన ప్రతిహామీనెరవేర్చలేదని, జగన్ ప్రజల్లోకి వెళ్తున్నప్పుడు వస్తున్న స్పందన చూసిన తరవాత ప్రభుత్వం లో కదలిక వచ్చిందని అన్నారు. పెదకూరపాడు నియోజక వర్గం పరిధిలోని పెదకూర పాడు, అమరావతి మండ లాల పార్టీ కార్యకర్తల సమావేశం శుక్రవారం రాత్రి స్థానిక ఏ వి ఆర్ కన్వెన్షన్ సెంటర్ నందు జరిగింది. ఈసందర్భంగా జరిగిన సభకు మండల వైసీపీ అధ్యక్షులు భవిరిశెట్టి హనుమంతరావు అధ్యక్షత వహించారు. బాబు షూరిటీ - మోసం గ్యారంటీ అనే కార్యక్రమం మూడవ దశలో భాగంగా మండల స్థాయిలో రెండు మండలాల కార్యకర్తలతో సమావేశమై ఈ కార్యక్రమంపైఅవగాహన కల్పించారు. ఈనెల 21వ తేదీ నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు 15 రోజులు పాటు ఈ కార్యక్రమాన్నిగ్రామాల్లోకి తీసుకొని వెళ్లి ప్రచారం చేయాలని నంబూరు శంకరరావు కార్యకర్తలను కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం మోసాలనుఅర్థమయ్యేలా వివరిం చాలని తెలిపారు. ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజల పూర్తిగా మోసపోయా రన్నారు. ఏడాది కాలంగా ప్రజలకు చేసిందేమీ లేక పోయినా సుపరిపాలన - తొలి అడుగు అంటూ ప్రజలను మరోసారి ఏ మార్చే యత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలను అదిగో చేస్తున్న ఇదిగో ఇస్తున్నామంటూ అసత్య ప్రచారాలు చేయటం తప్ప ఒక ్క పథకాన్ని కూడా సమర్థవంతంగా అందించిన దాఖలాలు లేవని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తే కూటమి ప్రభుత్వ మాత్రం ఇచ్చే అరకొర పథకాలను షారుతులు విధించి అనర్హులంటూ లబ్దిదారులను కుదిస్తుందని తెలిపారు. వారి మోసాలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న కాలంలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ సర్దార్ హాష్మీ, కాపు కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ మంగిశెట్టి కోటేశ్వరరావు, రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి కొండవీటి కోటేశ్వరరావు, పల్నాడు జిల్లా వైసీపీ పంచాయతీ వింగ్ అధ్యక్షులు ఆలా లక్ష్మీ నారాయణ, నాయకులు ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ఈదా సాంబిరెడ్డి , బెల్లంకొండ మీరయ్య, చిలకా సాంబయ్య, నాయుడు రాంబాబు, వాసు వెంపా, పులిపాటి వెంకట పవన్ కుమార్, మచ్చికలపూడి వీర రాఘవయ్య, గుబ్బ క్రిష్టయ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ విజిలెన్స్ అధికారుల తనిఖీ



ఎరువుల దుకాణంలో స్టాక్ పరిశీలిస్తున్న విజిలెన్స్ అధికారులు

**దుగ్గిరాల, జులై 18 (ఆంధ్రప్రభ) :** మండలంలోని రేవేంద్రపాడు, ఈమని గ్రామాల్లో వ్యవసాయ, విజిలెన్స్ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. రేవేంద్రపాడులోని సునీత ఎంటర్ప్రైసెస్, లలితా పరమేశ్వర ఎంటర్ప్రైసెస్, ఈమని లోని జీవిత ట్రేడర్స్ విత్తన, ఎరువుల, పురుగు మందుల దుకాణాలు మండల వ్యవసాయ అధికారి విజిలెన్స్ శాఖ వారు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు చేశారు. అమ్మకాలు, నిల్వలు, తదితర రికార్డులు, గోదాముల్లో నిల్వలు పరిశీలించారు. ఈ తనిఖీలో విత్తనాలు, ఎరువులు,పురుగు మందులకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి బిల్ లు లేకపోవడం అధికారులు గుర్తించారు.సరైన పత్రాలు చూపని 23.60 లక్షల విలువగల 82.39 క్వింటాళ్ల విత్తనాలు, 52000 విలువ గల 110 ఎరువులు, 44 వేల విలువ గల 27.5 పురుగు మందుల అమ్మకాలు నిలుపుదల చేయాలని ఆదేశించారు.ఇతర రాష్ట్రాల్లో కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకి రాష్ట్రప్రభుత్వ బిల్లు తరువాత అమ్మకాలు అనుమతి ఇవ్వడం జరుగుతుందని ఏవో తెలిపారు .తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి ఆర్.విజయ్ బాబు, ఏడిఏ పిటిఎల్ సిహెచ్ తిరుమలా దేవి, విజిలెన్స్ సీఐ సిహెచ్ రవి బాబు, గుంటూరు మండల వ్యవసాయ అధికారి బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి




ప్రదర్శన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

**తాడేపల్లి, జులై 18 (ఆంధ్రప్రభ) :** సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని, మున్సిపల్ కార్మికులు తాడేపల్లి లో ప్రదర్శన నిర్వహించారు. సమ్మె మూడో రోజు శుక్రవారం మున్సిపల్ జోనల్ కార్యాలయం నుండి కార్మికులు ప్యారి కంపెనీ గేటు మీదగా బోసు బొమ్మ సెంటర్, మేక అమర రెడ్డి భవనం వరకు ప్రదర్శన నిర్వహించారు. గత ప్రభుత్వం విడుదల చేస్తున్న జీవోలను అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మేక అమరా రెడ్డి భవనంలో పి కృష్ణ అధ్యక్షతన సిఐటియు నాయకులు వేముల దుర్గారావు సిఐటియు విశిష్టత గురించి కార్మి కులకు వివరించారు. దుర్గా రావు మాట్లాడుతూ 1970 లో సిఐటి ఆవిర్భవించిన దగ్గర నుండి నేటి వరకు సిఐటియు చేపట్టిన అనేక పోరాటాలను సోదాహరణంగా తెలిపారు. 1974 లోనే తాడేపల్లిలో రైల్వే సమ్మెను జయప్రదం చేసిన తీరును ఆయన వివరిం చారు. కనిపిస్తే సిఐటియు నాయకులు కాల్చి పడేమని ఆర్డర్ ఉన్నా ఎమర్జెన్సీ రోజుల్లోనే సిఐటియు నాయకులు మేక అమరారెడ్డి తన అను చరు లు తోటి ఈ ప్రాంతంలో కార్మిక ఉద్య మాన్ని నిర్మిం చారు. సిఐటియు నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, డి వెంకట్ రెడ్డి, వేణు, డేవిడ్,రంగమ్మ, కొండయ్య, కామాక్షి,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
సమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్ మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరి యు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-జులై-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942515760 | వూన ఎస్ రావు |
| 2 | జూబ్లీహిల్స్ | 103942515087 | ధరాజుపల్లి త్రివేణి |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్